

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 281 • పేజీలు : 8 • బుధవారం 3 జూలై 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- గత ప్రభుత్వ విధానాలతో నిర్మాణరంగం కుదేలు
- ఇసుక మాఫియాతో దెబ్బతిన్న సామాన్యులు
- ఉచిత ఇసుక పాలసీతో గతంలో మంచి ఫలితాలు
- డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక అంతకంతకూ పెరుగుతన్న కంది పప్పు ధర
- పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దారుణంగా రోడ్లు
- ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయండి
- దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదాం
- ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తాం..



# పాలనలో మార్పు రావాలి..

### అధికారులు, మంత్రులతో సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,జూలై 2 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ధరల పెరుగుదల వల్ల సామాన్యులు ఇక్కట్లు పడుతున్నందున ధరల నియంత్రణపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక మిగతా 7లో

# రాహుల్ వ్యాఖ్యలు దారుణం





- గతమంతా కుంభకోణాలు..అవినీతిమయం
- దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్ పాలన
- కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం
- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం
- రాహుల్‌వి పిల్ల చేష్టలు..హిందువులను అవమానించారు
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధానిమోదీ
- మోదీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు

**న్యూఢిల్లీ,జూలై 2 :** కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోడీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిధ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో మిగతా 7లో

# హాథ్రస్‌లో విషాదం

- సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట
- దాదాపు 120 మంది మృతి చెందినట్లు గుర్తింపు
- సమీప ఆస్పత్రులకు క్షతగాత్రుల తరలింపు
- ప్రధాని మోదీ,సిఎం యోగీ తదితరులు దిగ్భాంతి
- సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు



**లక్నో,జూలై 2 :** ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 120 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు మిగతా 7లో

# రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

### - మోదీ, ఆర్థికమంత్రిని కలవనున్న చంద్రబాబు



**అమరావతి,జూలై 2 (ఆంధ్రపత్రిక):** గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో రేపు ఢిల్లీకి చంద్రబాబు, రాత్రి ఢిల్లీలోనే సీఎం చంద్రబాబు బస, ఎల్లుండి మోదీ, ఆర్థికమంత్రిని కలవనున్న చంద్రబాబు

# హైకోర్టు తీర్పు రాగానే కూల్చివేతలు..!



### - అనుమతుల్లేకుండా వైసిపి నిర్మాణాలు - హైకోర్టు స్టేటస్‌కో తో ఆగిన కూల్చివేతలు

**అమరావతి,జూలై 2 (ఆంధ్రపత్రిక):** ఏపీలో వైసీపీ కార్యాలయాల అంశం వివాదాస్పదమ యింది. వైసీపీ అన్ని జిల్లాల్లో నూ భారీ ప్యాలెస్‌ల తంహాలో నిర్మాణాలు చేపట్టింది. ఒక్క జిల్లాలో మినహా మరే జిల్లాలో నూ అనుమతులు లేకపో వడంతో మున్సిపల్ అధికారులు మిగతా 7లో

# సిఎం రేవంత్‌ను కలిసిన షర్మిల



7లో

- ఘనంగా వైఎస్ జయంత్యుత్సవాల నిర్వహణ
- విజయవాడ వేదికగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- తెలంగాణ సిఎం రేవంత్, భట్టిలకు ఆహ్వానం

# అమ్మాయి మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు



- ప్రియుడితో కలసి కశ్మీర్‌లో ఉంటున్నట్లు గుర్తింపు
- ప్రభుత్వం తలచకుంటే ఏమయినా చేయగలదు
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**కాకినాడ,జూలై 2 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీ వల తన కూతురు మిగతా 7లో

# ఎపిలో ఐఏఎస్ బదిలీలు

- రాష్ట్రంలో కొత్తగా పలు జిల్లాలకు కలెక్టర్లు
- 11మందిని బదిలీ చేస్తూ సిఎస్ ఉత్తర్వులు

**అమరావతి, జూలై 2 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం మిగతా 7లో

# పథకాలు ఇస్తే సరిపోదు..



- విపక్షహోదా సీట్లను బట్టే వస్తుంది
- ఓట్ల శాతాన్ని బట్టి విపక్ష నేతగా గుర్తించరు
- అభివృద్ధిని పక్కన పెట్టడం వల్లే జగన్ ఓటమి
- సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి,జూలై 2 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీలో సభ్యుల సంఖ్యను బట్టి ప్రతిపక్ష హోదా ఉంటుందని.. అంతే తప్ప ఓట్లశాతం మిగతా 7లో

# మాజీ సీఎం జగన్‌కు ఘనస్వాగతం



- నేటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో జగన్
- విజయవాడకు చేరుకున్న మాజీ సీఎం జగన్
- జై జగన్ నినాదాలతో హోరెత్తిన ఎయిర్ పోర్టు
- పార్టీకి చెందిన నేతలతో సమావేశాలు నిర్వహణ..

**అమరావతి,జూలై 2 (ఆంధ్రపత్రిక):** ఏపీలో తాజాగా జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ సమా వేశాల్లో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పులివెందులకు, ఆ తర్వాత బెంగళూరుకు వెళ్లిపోయిన మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ మిగతా 7లో



# అవినీతిని నిర్మూలించాలి

- బాబుకు యనమల లేఖ
- రెవెన్యూ రికవరీ యాక్ట్‌తో 'వైకాపా' అక్రమార్జనను రాబట్టాలి
- సీఎఫ్ఎంఎస్ ద్వారానే బిల్లుల చెల్లింపులు చేయాలి..
- మూలధన వ్యయంలో లీకేజీలను అరికట్టాలి

**అమరావతి,జూలై 2 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్ర బాబుకు తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లేఖ మిగతా 7లో

# విభజన సమస్యలకు పరిష్కారం..?

- విభజన సమస్యల పరిష్కార వేదికగా హైదరాబాద్
- జూలై 6న ముఖాముఖి చర్చలకు అంగీకారం..
- ఎజెండాపై కసరత్తు చేస్తున్న ఇరు రాష్ట్రాల అధికారులు
- ఇరు రాష్ట్రాల సిఎంల మధ్య సాగనున్న చర్చలు





**అమరావతి, జూలై 2 (ఆంధ్రపత్రిక):** విభజన సమస్యలపై దాదాపు పదేళ్ల తరవాత ఇప్పుడు అడుగు పడబోతోంది. ఉమ్మడి ఎపిలో సిఎంగా ఉన్న చంద్రబాబు ఇప్పుడు అడుగు వేశారు. తెలంగాణతో కలసి చర్చించాలన్న నిర్ణయానికి వచ్చారు. గత పదేళ్లుగా అధికారంలో మిగతా 7లో